క్లుప్తంగా

మైక్రో కంట్రోలర్‌పై శిక్షణ

ఒంగోలు సెంట్రల్: మైక్రో కంట్రోలర్ రియల్ టైమ్ పరిశ్రమల్లో దాని అప్లికేషన్స్ అనే అంశంపై స్థానిక క్విస్ కళాశాలలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అమృత విశ్వవిద్యాలయం ఎస్‌సీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ షేక్ రాజాక్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వైజ్ఞానిక ప్రపంచంలో మైక్రో కంట్రోలర్ ద్వారా అనుసంధానించబడిన ఆటోమెషన్ ఇండస్ట్రీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. డిజైనింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో రాణించేందుకు ఉద్యోగ కల్పనకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని చెప్పారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయిత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మైనంపాడులో వలంటీర్ల రాజీనామా



కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు మండలం మైనంపాడు సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు అట్లూరి ప్రశాంతి, కుంచాల దుర్గ, రాయిపాటి గంగయ్య, పొన్నగంటి కవిత శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి దారా వెంకట్రావుకు సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు వారు ప్రకటించారు. వలంటీర్ల రాజీనామా విషయాన్ని ఎంపీడీవో శ్రీహరికి తెలియజేస్తామని కార్యదర్శి వెంకట్రావు తెలిపారు.

జీజీహెచ్‌లో హీమోఫీలియా డే

ఒంగోలు టౌన్: స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్)లో శుక్రవారం ప్రపంచ హీమోఫీలియా డే నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు హీమోఫీలియా బాధితులకు వ్యాధిపై అవగాహన కల్పించారు. కొందరు బాధితులు వైద్యులను అడిగి తమ సందేహాలు తీర్చుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న సేవలను వైద్యులు చందూ, సునీత వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మెడిసిన్ హెచ్‌ఓడీ డాక్టర్ ఎస్.కళ్యాణి, ఆర్థోపెడిక్ హెచ్‌ఓడీ డాక్టర్ అజయ్ అమూల్యమైన సలహాలు అందించారు. అనంతరం హీమోఫీలియా సొసైటీ సభ్యుడైన రోహిత్, సిద్ధార్థ, వెంకటేశ్వర్లు హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్‌ను సత్కరించారు.

టీడీపీ, జనసేన నుంచి..

వైఎస్సార్ సీపీలో చేరికలు



టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ పిల్లి ప్రభాకరరావుకు వైఎస్సార్ సీపీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



వైఎస్సార్ సీపీలో చేరుతున్న మడనూరు నాయకులను ఆహ్వానిస్తున్న యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని, యువనేత ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు సబర్బన్: ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీలోకి టీడీపీ, జనసేన పార్టీల నుంచి వలసలు జోరందుకున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక డివిజన్‌లో, ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని గ్రామాల్లో భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. శుక్రవారం వైఎస్సార్ సీపీకి చెందిన జంక్షన్‌రావు ఆధ్వర్యంలో ఒంగోలు 13వ డివిజన్ కబాడిపాలేనికి చెందిన టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ పిల్లి ప్రభాకరరావు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరో 50 మంది అనుచరులు కూడా పార్టీలో చేరారు. కార్యక్రమంలో గొర్రెపాటి శ్రీనివాసరావు చింటూ మురళి, యరజర్ల రమేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువనేత ప్రణీత్‌రెడ్డి నేతృత్వంలో...

కొత్తపట్నం మండలం మడనూరు గ్రామం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన 50 మందికిపైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో దామతోటి కొండయ్య, దామతోటి శ్రీను, మర్తిపూడి జాలయ్య, ఐనంపూడి వెంకయ్య, సాదు చినకోటయ్య, చల్లాపల్లి రామకోటయ్య, మర్రిపూడి కోటేశ్వరరావు, కన్నెదారి శ్రీను, లింగంగుంట కృష్ణ, బిల్లా శ్రీను, దోనెంపూడి నారాయణ, పిట్ల మాలకొండయ్య, మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ శెట్టి కోటేశ్వరమ్మ, వెంకటాద్రి, చల్లాపల్లి బాలు, మిడసల రాంబాబు, ఏసురత్నం, ప్రళయకావేరి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశానికి పరీక్ష

మార్కాపురం రూరల్: ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2024–25కు మిట్టమీదిపల్లి ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం 21వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నెట్ సెంటర్ల నుంచి హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాల్సిందిగా తెలిపారు.

వైభవంగా రథోత్సవం

కొనకనమిట్ల: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గొట్లగట్టులో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రాములోరి రథోత్సవం వైభవంగా సాగింది. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంలో సతీసమేతంగా సీతారాముల స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామంలో ఊరేగించారు. వేదపండితులు వినుపాముల రామకృష్ణ శర్మ, శేఖరశర్మల మంత్రోచ్ఛరణల మధ్య మేళతాళాలతో, భజన బృందాలతో గొట్లగట్టు పురవీధుల్లో రథాన్ని లాగుతుండగా భక్తులు విరివిగా పాల్గొని తిలకించారు. ఉభయదాతలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు పులిహోరా, మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, చీతిరాల మాలకొండయ్య కుమారుడు వెంకటేశ్వర్లు భక్తులకు పులిహోరా అందజేశారు.

మంచి నాయకుడికి అండగా ఉందాం



అమ్మనబ్రోలులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు, కార్యకర్తలు



ముస్లిం నాయకులను ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- అమ్మనబ్రోలులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: ఎల్లప్పుడూ ప్రజల బాగుకోసమే ఆలోచించి వారికి మేలు చేయాలని నిరంతరం పాటుపడే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి నాయకుడికి ప్రజలందరూ అండగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. గడపగడపకు మన నాగార్జున అన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న సంకల్పంతో సీఎం జగన్ నిరంతరం పాటుపడ్డారని వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశారని తెలిపారు. ప్రతి ఇంటికి ఏదో ఒక మంచి చేసిన నాయకుడిగా జగనన్న నిలిచారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్న ప్రజలను వృద్ధిలోకి తీసుకెళ్లాలని ఆయన తాపత్రయపడటం చూస్తే నిజంగా ఇలాంటి నాయకుడు ప్రజలకు కావాలనిపిస్తోందన్నారు. 2019–24 మధ్య కాలంలో లక్షల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు జగనన్న అందించారన్నారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు అప్పులు చేసిన నగదును ఏ ఒక్కరికీ అందించకుండా లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికెళ్లాయో సమాధానం చెప్పాలన్నారు. ఈ విషయాన్ని గ్రహించి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకే ప్రజలంతా ఓటేసి తనను గెలిపించి తద్వారా జగనన్నను సీఎంను చేసుకోవాలని కోరారు. ముందుగా గ్రామంలోని అబ్దుల్‌కలాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, లిడ్‌క్యాప్, హౌసింగ్ కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు కంచర్ల సుధాకర్, కొలకలూరి విజయ్‌కుమార్, గ్రామ నాయకులు కోయి హనుమయ్య, కాట్రగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ బత్తుల రవీన, కట్టా రాజా, ఉన్నం శ్రీనివాసరావు, కాటూరి ఆదియ్య, సయ్యద్ కరిముల్లా, మదార్, భాస్కరరావు, తుపాకుల హరిప్రసాద్, జానీ, యోదా, సయ్యద్ జిలానీ, కరిముల్లా, శింగయ్య, తోటపల్లి రామస్వామి, బత్తుల కొండయ్య, బాపట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం నాయకులు...

నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ముస్లిం నాయకులు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన సయ్యద్ కరిముల్లా, మదార్, బాజి, సయ్యద్ జిలానీ ఒంగోలులోని మంత్రి మేరుగు నాగార్జున కార్యాలయంలో మేరుగు నాగార్జునను కలిసి పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కంచర్ల సుధాకర్, కాట్రగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టింబర్ సామిల్స్ సమస్యలపై సమావేశం



మాట్లాడుతున్న సత్యనారాయణ

ఒంగోలు సెంట్రల్: టింబర్ సామిల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మెగిలిపువ్వు సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఉడ్ కాంప్లెక్స్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సింధూర రెసిడెన్సీలో నిర్వహించనున్న సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు జిల్లాలో కొత్త సామిల్లులు ఏర్పాటు చేసుకున్న వారికి లైసెన్సులు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులతో పాటు పలువురు బాధ్యులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ ఐ.నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ బత్తుల రమేష్, కోశాధికారి ఎం.సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి బీఎన్ విజయకుమార్ నామినేషన్

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ నుంచి పోటీచేస్తున్న బీఎన్ విజయకుమార్ నామినేషన్ పత్రాలను ఆయన సోదరుడు బీఎన్ అనిల్, టీడీపీ నాయకులు శుక్రవారం ఆర్‌ఓ గోపాలకృష్ణకు అందించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన దోస్తి ఫౌండేషన్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహబూబ్

ఒంగోలు టౌన్: ఎండలు తీవ్రంగా మండిపోతున్న తరుణంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు నగరంలోని దోస్తి ఫౌండేషన్ ఎస్‌ఎం ఫ్రూట్స్ ఆవరణలో శుక్రవారం మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత పదేళ్లుగా ప్రతి ఏడాది వేసవిలో మంచినీటి చలివేంద్రాలు, మజ్జిగ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ తెలిపారు. సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సీహెచ్ వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో దోస్తి ఫౌండేషన్ సభ్యులు నత్తల శ్రీనివాసరావు, సూర్య శ్రీ ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ పెంచిన ఫ్యాన్

- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
- ఒంగోలులో బాలినేని శ్రీకావ్య, బసవన్నపాలెంలో మేరుగు చందన్..
- పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు సైతం...
- ప్రజల్లో విశేష ఆదరణ

ఒంగోలు టౌన్: ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్లు కూడా ప్రారంభం కావడంతో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఆ పార్టీ అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు, పార్టీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ముమ్మరంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

ఐదేళ్లుగా ఎంతో చేశారు : బాలినేని శ్రీకావ్య

ప్రచారంలో మహిళలు



ఒంగోలు 4వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

హమ్ సబ్ ఆప్కే సాథ్ హై... ఫిర్ భీ వాసన్నకు జితాలేంగే అంటూ ముస్లింలు.. ముఖ్యంగా మహిళలు బాలినేని శ్రీకావ్యకు మాట ఇస్తున్నారు. ఐదేళ్లుగా మీరు మాకెంతో సహకరించారు.. కరోనా వచ్చినప్పుడు భయంతో వణికిపోయాం.. రెడ్‌జోన్‌తో దిక్కుతోచక తల్లడిల్లాం.. అంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మాకు వాసన్న పెద్ద కొడుకులా నిలబడ్డారు.. ధైర్యం చెప్పి మాకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.. వలంటీర్ల ద్వారా బియ్యం, కందిపప్పు, సరుకులు, కూరగాయలు అందజేశారు.. కరోనా సోకిన వాళ్లకు అత్యవసర చికిత్స చేయించారు.. ప్రాణాలను కాపాడి మా కుటుంబాలకు అండగా నిలిచారు.. అలాంటి నాయకుడిని మేమెందుకు పోగొట్టుకుంటాం..ఎవరెన్ని చెప్పినా వినం.. మళ్లీ వాసన్నకే ఓటేస్తాం.. గెలిపించుకుంటాం అంటూ భరోసా ఇస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు 4వ డివిజన్‌లోని ఇస్లాంపేట ఫస్ట్ లైన్‌లో బాలినేని శ్రీకావ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాయల్ ఫ్లెక్సీ వద్ద మొదలైన ప్రచారంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొని శ్రీకావ్య వెంట నడిచారు. ఇంటింటికీ తిరిగి బాలినేని హయాంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు అందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేస్తున్నారు. అన్ని రకాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే.. అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛన్లు అందజేయాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. శ్రీకావ్య మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో కరోనా మహమ్మారి వలన రెండేళ్లు వృథాగా పోయాయని, మిగిలిన మూడేళ్లలో ఒంగోలు అభివృద్ధికి బాలినేని కృషి చేశారని చెప్పారు. ఇస్లాంపేట సమస్యలెన్నో బాలినేని పరిష్కరించారని చెప్పారు. రూ.కోటి నిధులతో బాపూజీ కాంప్లెక్స్ దగ్గర నుంచి డాన్‌బాస్కో స్కూలు వరకు డ్రైనేజీ నిర్మించి మురుగునీటి సమస్య పరిష్కరించారని వివరించారు. షాదీ ఖానాకు ప్రహరీ నిర్మించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇస్లాంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ షేక్ నూర్జహాన్, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ కాలేషా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, నగర అధ్యక్షుడు మునవర్, షేక్ ఖాదర్‌బాషా, చాంద్‌బాషా, షాజహాన్, అబిద్, హయతి, రఫి, ఆసిమ్, రబ్బానీ, సాదిక్, బాజీ, కరీముల్లా, మౌలా, కరాటే కరిముల్లా, సైదా, రహీం, షకీల్ బాషా, జాఫర్, ఫ్రూట్స్ మహబూబ్, జిల్లెలమూడి రమాదేవి, షేక్ సగీనా, బొమ్మినేని మురళి, రమ్య రాం, ఆశా జేష్వ, షకిల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మేరుగు నామినేషన్‌కు భారీగా తరలిరావాలి : వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంట్ యువజన అధ్యక్షుడు మేరుగు చందన్



బసవన్నపాలెంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్

మద్దిపాడు: వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి మేరుగు నాగార్జున ఈ నెల 24వ తేదీ నామినేషన్ వేయనున్నట్లు ఆయన కుమారుడు, పార్టీ బాపట్ల పార్లమెంట్ యువజన అధ్యక్షుడు మేరుగు చందన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బసవన్నపాలెంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చందన్ పాల్గొని ప్రసంగించారు. నామినేషన్‌కు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. గత ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణులు నామినేషన్‌కు భారీగా తరలివచ్చారని, అంతకు మించి ఈసారి కూడా కదంతొక్కాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుస్తుందన్న విషయాన్ని ప్రత్యర్థులకు నామినేషన్ రోజే తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి యువకులు బైకులపై ర్యాలీగా వస్తామని చెప్పారు. అందరూ ఉత్సాహంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని చందన్ కోరారు. ర్యాలీకి వచ్చేవారు ఎండవేడిమి తగలకుండా టోపీలు, వాటర్‌బాటిల్స్ దగ్గర ఉంచుకోవాలని ఆయన సూచించారు. నామినేషన్ వేసే వరకూ ప్రతి వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యుడు మేరుగు నాగార్జునను బలపరిచే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అందరూ పేర్నమిట్ట వద్దకు చేరుకుని ర్యాలీగా సాగుదామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, మండల కో ఆర్డినేటర్ భవాని ప్రసాద్, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్లపాటి రవి, తేళ్ల పుల్లారావు, జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, చిన్న అప్పయ్య రామమూర్తి, బెజవాడ రాము, నారా సుబ్బారెడ్డి, లింగా రామకృష్ణారెడ్డి, విల్సన్, పిట్టల ఆంజనేయులు, బాల చంద్రమౌళి, శ్రీకాంత్, కామేశ్వరరావు, మద్దినేని చెంచయ్య, మండల స్థాయి నాయకులు, గ్రామాల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి : వైఎస్సార్ సీపీ నాయకుడు వెన్నపూస వెంకటరెడ్డి



ఒంగోలు 9వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఒంగోలు సిటీ: సంక్షేమం, అభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకుడు వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఒంగోలు 9వ డివిజన్‌లోని పులి వెంకటరెడ్డి కాలనీలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలును అభివృద్ధి చేయాలంటే అది ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. అందుకోసం ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే బాలినేని సహకారంతో 9వ డివిజన్లో సుమారు రూ.7.53 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా రూ.30.98 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమైనట్లు వివరించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పందిళ్ల గోపాలకృష్ణ, సురేష్, వంశీ, శ్రీనివాసరావు, రావుల రవితేజ, వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం : చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు



తొర్రగుడిపాడులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): సంతనూతలపాడు నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దామని నాయకులు, కార్యకర్తలకు చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని తొర్రగుడిపాడు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయనను మళ్లీ సీఎం చేసుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం మేరుగు నాగార్జునను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థులను ఓడించండి

ఒంగోలు సెంట్రల్: ఎన్డీయే కూటమి అభ్యర్థులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక నందూరి ప్రసాదరావు భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, దాని కూటమిని ఓడించాలని కార్మికవర్గాలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, కార్యదర్శి గంటినపల్లి శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసులు, కల్పన, పి.శ్రీనివాసరావు, మహేష్, ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ విజయమ్మ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న రాఘవరావు

కొత్తపట్నం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, కార్యకర్తలు కేక్ కట్ చేసి విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ కేక్ పంచిపెట్టారు. వీరరాఘవరావు మాట్లాడుతూ విజయమ్మ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొత్తపట్నం గ్రామ అధ్యక్షుడు బంకా శ్రీధర్, గ్రామ యూత్ అధ్యక్షుడు బేల్దారి నాగరాజు, నాయకులు తంబి కాంతారావు, కోడూరి శ్రీను, మోటుపల్లి బాబు, కట్టా శేఖర్, గౌరవరపు శివాజీ, బట్టు ప్రభాకర్, తంబి సురేష్, తంబి నరసింహరావు, తంబి వెంకటేశ్వర్లు, దోనె రామ్మోహన్, పెద్ది కృష్ణారెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.